నవభూమి
www.navabhoomi.in
6
హైదరాబాద్
మంగళవారం
03,జూన్2025

# సోషల్ మీడియా కోఆర్డినేటర్ జోగు గోపి దాడిని కండించిన నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు

**పాలకుర్తి నవభూమి జూన్ 02 :**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు.జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని బొమ్మెర గ్రామానికి చెందిన,పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కో– ఆర్డినేటర్ జోగు గోపి తెలంగాణ తల్లి విగ్రహ వివాదంలో కాంగ్రెస్ నాయకుల దాడిలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుటుండగా,నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు సోమవారం జోగు గోపి ని పరామర్శించి,అధైర్య పడొద్దు మనకు అండగా బీఆర్ఎస్ పార్టీ, ఎర్రబెల్లి దయాకర్ రావు అండగా ఉన్నాడని, పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్,పల్ల సుందర్ రామిరెడ్డి,జిల్లా మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్, జెడ్పిటీసి పుస్కూరి శ్రీనివాసరావు,బీఆర్ఎస్ పార్టీ పాలకుర్తి మండల అధ్యక్షులు పసునూరి నవీన్,దేవరుప్పుల మండల అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ ,బీఆర్ఎస్ నాయకులు కొల్లూరు సోమయ్య, కూతాటి నర్సింహ, గద్దం రాజు, మహేందర్ నాయక్, వడ్లకొండ వినయ్,దేశగాని సతీష్, అష్రఫ్ పాషా, గుండె రమేష్,రాజేష్ నాయక్,మెడ విద్యాసాగర్, సురేష్ నాయక్, భరత్,అరుణ్,ప్రవీణ్, దయాకర్, కాడబోయిన యాదగిరి,యాన్నకూస యాకయ్య,జిట్టబోయిన కొమురెల్లి,జంపాల



రాజు,శ్రావణ్,బొంకూరి యాకయ్య, వంగాల గణేష్, బొంకూరి ఉప్పలయ్య తదితరులు ఉన్నారు.

## ఇనుగుర్తి ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మహబూబాబాద్ టౌన్ జూన్ 02, నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. వీరన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన యంఈఓ రూపారాణి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో పోరాటాలు చేసి, ఎంతోమంది ప్రాణాలు అర్పించారని గుర్తుచేశారు. ఆ త్యాగాలకు నిజమైన గౌరవం ఇవ్వాలంటే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా నడిపించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ప్రధానోపాధ్యాయుడు వీరన్న మాట్లాడుతూ, తెలంగాణ ఏర్పాటుతో అణగారిన వర్గాలకు న్యాయం జరగుతుందని ఆశించామని, అయితే పాలకుల నిర్లక్ష్య ధోరణి వల్ల విద్య, వైద్యం, పారిశ్రామికం, వ్యవసాయం రంగాల్లో ఆశించిన అభివృద్ధి కనపడడం లేదని అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగమించి ఆదర్శ రాష్ట్రంగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. వేంకటేశ్వర చారి, సారంగపాణి, యాకన్న, నిర్మల, కేతమ్మతో పాటు హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదు: టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్



**మహబూబాబాద్ టౌన్, జూన్ 2, నవభూమి ప్రతినిధి:** తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) మహబూబాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం (కోర్టు సెంటర్) వద్ద ఘనంగా నివాళులు అర్పించి, ఉద్యమ నాయకులను స్మరించారు.ఈ సందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో అన్యాయం జరిగిందని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడితేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, 1969 తొలి దశ ఉద్యమం నుంచి 2009 మలిదశ ఉద్యమం వరకు సకల జనుల పోరాటం, ప్రాణత్యాగాల ఫలితంగానే 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని తెలిపారు. అయితే, ప్రజల ఆకాంక్షలు ఇంకా పూర్తిగా నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ సూచించినట్లు, భౌగోళిక తెలంగాణ సాధించినంత మాత్రాన సరిపోదని, ప్రజాస్వామిక తెలంగాణ ఏర్పడితేనే ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. భవిష్యత్తులో సామాజిక తెలంగాణ కోసం ప్రజలు పోరాడాల్సిన అవసరం ఉందని, ఈ ఉద్యమంలో ప్రగతిశీల భావాలు గల ఫెడరేషన్ కార్యకర్తలు భాగస్వాములు కావాలని రాచకొండ ఉపేందర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సోమ విష్ణువర్ధన్, మహబూబాబాద్ మండల అధ్యక్షులు ఘనపురం భిక్షపతి, ప్రధాన కార్యదర్శి సరెడ్డి లింగారెడ్డి, ఉపాధ్యక్షులు గునిగంటి శ్రీనివాస్, కార్యదర్శులు వీఎండి రఫీక్, సోమ రవి, జిల్లా కౌన్సిలర్లు చిందం శ్రీనివాస్, భూక్య జబర్ లాల్, దబ్బా నరేష్, జీవోల కమిటీ కన్వీనర్ నేలపోగుల దుర్గయ్య, వివిధ మండలాల బాధ్యులు వై యాకయ్య, కొత్త వెంకటేశ్వర్లు, జి ప్రకాశం, సీనియర్ కార్యకర్తలు కడారి మల్లికార్జున్, బానోతు రవీందర్, టి. ప్రభాకర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం

### వ్యవసాయ సహాయ సంచాలకులు కే.శ్రీపాల్

**కాటారం,జూన్ 2 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 'నాణ్యమైన విత్తనం – రైతన్న కు నేస్తం' లో భాగంగ సోమవారం రోజున ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ లో తయారు చేయబడిన వరి,పెసర విత్తనాలను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేశారు.డబ్ల్యూజిఎల్ – 962 రకం వరి విత్తనాలు 10 కేజీల బ్యాగ్ 50/– రూపాయలు అదే విధంగా ఏంజిజి పెసర విత్తనాలు 3 కేజీల బ్యాగ్ 50/– రూపాయలు రైతులకు అందుబాటులో ఉన్నాయని,ప్రతీ రెవిన్యూ గ్రామానికి రెండు వరి విత్తనాల బ్యాగ్ లు,పెసర విత్తనాలు ఒక బ్యాగ్ చొప్పున మండలం లోని 30 రెవిన్యూ గ్రామాలకు గాను 60 వరి విత్తనాల బ్యాగ్ లు,30 పెసర విత్తన బ్యాగ్ లు అందుబాటులో ఉన్నాయని రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీపాల్ కోరారు.ఈ కార్యక్రమంలో కాటారం వ్యవసాయ శాఖ అధికారిణి పూర్ణిమ,వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు ఎన్.దీపక్,ఎండి.ఆష్మా, జె.రాజన్న,గ్రామ రైతులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి అనుచరుల చేతిలో

# మొలుగురి యాకయ్య గౌడ్‌కు తీవ్ర గాయాలు

**పాలకుర్తి నవభూమి జూన్ 01:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలోతెలంగాణ తల్లి విగ్రహ స్లాబు నిర్మాణంలో అడ్డుకున్న బీఆర్ఎస్ నాయకుల చేతిలో కాంగ్రెస్ నాయకులు మొలుగురి యాకయ్య గౌడ్ కు తీవ్ర గాయాల పాలు అయ్యారు. ఈ సందర్భంగా మొలుగురి యాకయ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదివారం పరామర్శించారు.వివరాల్లోకి వెళ్తే..కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో,ఇచ్చిన సోనియా గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పడినటువంటి తెలంగాణ ప్రభుత్వం దొర అహంకార పద్ధతిలో జరుగుతున్నటువంటి దాడులు,కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం కోసం అహర్నిశలు కష్టపడ్డ నాయకులు ఈరోజు పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కోసం ఏర్పాటు చేయబడిన,పాలకుర్తి రాజీవ్ గాంధీ చౌరస్తాలో విగ్రహ ప్రతిష్టాపన కోసం స్లాబ్ ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా కుట్రపూరిత టిఆర్ఎస్ ప్రభుత్వం మతిస్థిమితం లేని పరిస్థితిలో బీఆర్ఎస్ నాయకులు ఇంత దారుణానికి పొడికట్టారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. మొలుగురి యాకయ్య గౌడ్ పై దాడి టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల దుర అహంకార దూరంలా కనిపిస్తున్నది అన్నారు.గత గత తెలంగాణ ప్రభుత్వం పాలకుర్తి చివరస్తలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని తొలగించారు.ఈరోజు వరకు పాలకుర్తి నియోజకవర్గం హెడ్ క్వార్టర్ లో తెలంగాణ తల్లి విగ్రహం లేకపోవడం ఒక విధంగా సిగ్గుచేటుగా భావించిన కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కోసం నిత్యం పోరాడుతూ విగ్రహ ఏర్పాటు కోసం స్లాబ్ నిర్మాణం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పైన బురద జలడం కోసం పూనుకున్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈరోజు జరుగుతున్న విషయంలో ఇన్వాల్వ్ అయి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల మీద దాడి చేశారు.ఈ తెలంగాణ రాష్ట్రంలో కొట్లాడి తెచ్చుకున్నా రాష్ట్రంలో,తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ ఈ ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకులపై జరుగుతున్న దాడులను కాంగ్రెస్ ప్రభుత్వం చట్టపరమైన చర్యలను తీసుకుంటుందన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం అనేది తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆరాధ్య దైవం.దీన్ని కాదనే నాయకుడు అధికారం ఎవరికి లేదు. ఎందుకంటే తెలంగాణ తల్లి మన ప్రతీక.పాలకుర్తి నియోజకవర్గం ఏడ్కోటలో తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కోసం నా ప్రాణ త్యాగానికైనా వెనకానాడని మొలుగురి యాకయ్య గౌడ్ శబాదం చేశారు.



## కాటారంలో ఘనంగా

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు













**కాటారం,జూన్ 2 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు.వివరాల్లోకి వెళితే మండల కేంద్రం లోని అంబేద్కర్ కూడలిలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేసి శుభాకాంక్షలు తెలియ జేసారు.అలాగే మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్ పార్టీ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. మండల రెవిన్యూ కార్యాలయంలో కాటారం తహశీల్దార్ నాగరాజు,మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు,మండల పంచాయతీ అధికారి వీరస్వామి,కాటారం పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ మ్యాక అభినవ్, డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి,కాటారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి షకీర్ ఖాన్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాటారంలో డాక్టర్.మౌనిక,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద చైర్మన్ ప్రశాంత్,కాటార జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాలు,కాటారం ఎక్సైజ్ స్టేషన్ లో ఎస్ఐ కిష్టయ్య,అటవీ శాఖ కార్యాలయం వద్ద అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు,పండ్లు పంపిణీ చేసి తెలంగాణ రాష్ట్ర విశిష్టతను వివరించారు.కాటారం మండలం లోని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో,గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద,వివిధ పార్టీల వారు కూడా పార్టీలకు అతీతంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అధికారులు, నాయకులు మాట్లాడుతూ..శుభకార్యం తల పెట్టేటప్పుడు దేవుడిని,తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు తెలంగాణ అమరుల త్యాగాలను స్మరించుకోవడం మన ధర్మం అన్నారు.అది వారి త్యాగానికి మనం ఇచ్చే గొప్ప గౌరవం అని అన్నారు.జై తెలంగాణ..ఇది నినాదం కాదని యావత్తు తెలంగాణ ప్రజల శ్వాస అని,అంతేకాదు అస్తిత్వం,ఆరాటం,పోరాటం,ఆత్మగౌరవం,చైతన్యం, భావోద్వేగం అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అసువులు బాసిన త్యాగధనులకు వేల వేల వందనాలు.. అరవై ఏండ్ల తెలంగాణ అస్తిత్వ ఉద్యమాల్లో వారి పోరాటం,అమరం,అజరామరం.. వారి త్యాగం,వారి త్యాగ స్ఫూర్తి నిరూపమానం అన్నారు. జీవితాన్ని త్యాగం చేయడమంటే మాటలు కాదు.అయినా ఏండ్ల తెలంగాణ కలను నిజం చేయడం కోసం వారు తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యజించారు.నా వల్ల నైనా తెలంగాణ రాష్ట్రం రావాలి అని విద్యార్థి శ్రీకాంత్ చారి,పోలీసు కానిస్టేబుల్ కిష్టయ్య,సిరిపురం యాదయ్య, వేణుగోపాల్, యాదిరెడ్డి లాంటి వందల మంది ప్రాణాలర్పించారన్నారు. తెలంగాణ ఉద్యమంలో బలిదానాలు చేసుకుంది కేవలం 459 మందే అని గత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది.కానీ ఉవ్వెత్తున ఎగిసిపడ్డ ఉద్యమం లో 1200 మందికి పైగా ఉద్యమకారులు ప్రాణాలు అర్పించారు అని అన్నారు.కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ అమరులైన బిడ్డలను కోల్పోయిన ఆ కుటుంబాలను రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుంది అని అన్నాడు.తెలంగాణ అమర వీరుల స్ఫూర్తితో వారి ఆశయ సాధనకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని,వారు కలలు కన్న తెలంగాణ పునర్నిర్మాణానికి చిత్త శుద్ధితో కృషి చేస్తామన్నారు.వందలాది అమరుల త్యాగ ఫలం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అని వారి స్ఫూర్తి నిత్యం మదిలో మెదిలేల వీరుల త్యాగం భవిష్యత్ తరాలకు తెలిపేలా మనందరం సమిష్టి గా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, రాజకీయ నాయకులు,కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు,విద్యార్థి సంఘాలు,ప్రజా సంఘాలు, గ్రామ ప్రజలు,వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి గ్రామాల్లో భూ భారతి రెవిన్యూ సదస్సులు

### కాటారం మండల రెవిన్యూ అధికారి నాగరాజు



**కాటారం,జూన్ 2 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల ప్రకారం భూ భారతి చట్టం 2025 అమలులో భాగంగా జూన్ 3 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు కాటారం మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుంది అని తహశీల్దార్ నాగరాజు తెలియ జేసారు.ఈ నెల 3న బయ్యారం,ఆదివారం పేట,4 న బొప్పారం,దామెరకుంట,5 న చిదినపల్లి, ధన్వాడ,6 న చింతకాని,ధర్మసాగర్,9 న దేవరాం పల్లి,గూడూరు,10న గారెపల్లి, గుమ్మల్లపల్లి,11 న కంబాలపాడు, గుండ్రాతుపల్లి,12న కాటారం, జాదురావుపేట,13 న కొత్తపల్లి,మల్లారం,16 న మేడిపల్లి ,ఓడిపిల వంచ,17 న నస్తూరుపల్లి, రఘుపల్లి,పోచంపల్లి,18 న నల్లగుంట, పోతుల్వాయి,రేగులగూడెం,19 న మారేపల్లి, ప్రతాపగిరి,వీరాపూర్,20 న సుందరాజుపేట, విలాసాగర్ రెవిన్యూ గ్రామాల పరిధిలో గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద భూ భారతి రెవిన్యూ సదస్సులు జరుగుతాయని కాటారం తహసీల్దార్ నాగరాజు ఒక ప్రకటనలో తెలియ జేశాడు.ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ యజమాను లు రైతులు తమ భూమి రికార్డుల యందు ఏమైనా తప్పులు ఉన్న లేదా అర్హత ఉండి రెవెన్యూ రికార్డుల యందు పేర్లు నమోదు కాక పోయినా మరియు ఏ ఇతర భూ సమస్యలు ఉన్న జూన్ నెల మూడో తేదీ నుంచి నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో రైతుల సమస్య ల పరిష్కారం కోసం గ్రామాలలో నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు చేసుకుంటే పరిశీలించి సమస్యలు పరిష్కరించడం జరుగుతుంది అని అన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ నాగరాజు తెలిపారు.

## బొడ్రాయి విగ్రహ ప్రతిష్టపనకు హాజరైన యువనేత సూర్య



**మంగపేట, జూన్ 02(నవభూమి):** మంగపేట మండలం బాలన్నగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని నరేంద్రరావుపేట గ్రామంలో బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువ నాయకుడు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్య హాజరయ్యారు.అదే విధంగా శనగకుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు సుధాకర్ నాన్న చిన్న నర్సయ్య గత కొద్దీ రోజుల క్రితం అనారోగ్యం తో స్వర్గస్థులు అవ్వగా వారి నివాసం వద్దకు వచ్చి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి దశదిన కర్మలకు గాని ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం చేసి అన్ని విధాలా వారి కుటుంభానికి కాంగ్రెస్ పార్టీ అండగా వింటూ వారిని ఆదుకుంటుంది అని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, రాష్ట్ర రోడ్డు రవాణా డైరెక్టర్ వసంత శ్రీనివాస్,మరియు జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్ మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**మహబూబాబాద్ టౌన్ జూన్ 2, నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అమరవీరుల త్యాగా లను స్మరించుకున్నారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అమర వీరుల పోరాటం అమోఘ మైందని, వారి త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజల సురక్షణతోపాటు సమాజ శాంతి భద్రతలను పరిరక్షించడం పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యత అని అన్నారు. రాష్ట్రాభివృద్ధికి శాంతియుత వాతావరణం అవసరమని, అందులో పోలీసు శాఖ పాత్ర కీలకమని స్పష్టం చేశారు.అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో పనిచేస్తూ రాష్ట్ర స్థాయిలో జిల్లా పేరు ప్రతిష్టలు పెంచే విధంగా పనిచేయాలని సూచించారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షించారు.అనంతరం జిల్లా పోలీస్ శాఖకు చెందిన ఉత్తమ విధి నిర్వహణ చేసిన అధికారులకు ఎస్పీ గారు పోలీస్ పతకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో తెలంగాణా తల్లి విగ్రహావిష్కరణలో మంత్రి పొంగులేటి

◆ **తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడి.**

**పాలకుర్తి నవభూమి జూన్ 02 :**జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో ని రాజీవ్ చౌరస్తాలోతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని,తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణకు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రాష్ట్రంలో రెండవ తెలంగాణ తల్లి విగ్రహాన్ని సోమవారం ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఇందుకు ముందు రాష్ట్రంలో మొదటి నూతన తెలంగాణ తల్లి విగ్రహాన్ని తెలంగాణ సచివాలయంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించిన సంగతి తెలిసిందే.దాని అనంతరం రెండవ విగ్రహాన్ని పాలకుర్తిలో ఆవిష్కరించడం విశేషంగా నిలిచింది.ఈ విగ్రహ ప్రత్యేకత ఏమిటంటే ఇది తెలంగాణ ఆడబిడ్డను ప్రతిబింబించేలా, ఒక సామాన్య మహిళ రూపంలో రూపొందించబడింది. ఆకుపచ్చ చీరలో, రాష్ట్రాన్ని ప్రతినిధించే పచ్చని పంటలతో అనుబంధంగా, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిఫలించేలా ఈ విగ్రహాన్ని తయారుచేశారు.ఇది ప్రతి తెలంగాణ వాసిలో గర్వభావాన్ని కలిగించేదిగా ఉంది.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం సాంస్కృతికంగా, రాజకీయంగా ఎంతో గొప్పదైన చరిత్ర కలిగినది,తెలంగాణ తల్లి విగ్రహం మన జాతియైన ఆకాంక్షలకు,మన భవిష్యత్తుకు ఒక స్ఫూర్తిగా నిలుస్తుంది.పాలకుర్తిలో ఈ విగ్రహం ఏర్పాటవడం గొప్ప విషయం, ఇక్కడి ప్రజలు గొప్ప చరిత్రను కలిగి ఉన్నారు.ఈ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది అని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే





మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ..ఈ విగ్రహం స్థానిక ప్రజల ఆత్మగౌరవానికి, మహిళల సంక్షేమానికి ఒక ప్రతీక. తెలంగాణ ఆడబిడ్డ ఎదుగుదలకు ఇది చిహ్నంగా నిలుస్తుంది.పాలకుర్తిలో రెండవ విగ్రహం ఏర్పాటు చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను,అని చెప్పారు.ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ద్వారా మన సంస్కృతి, మన మూలాల పట్ల గౌరవాన్ని వ్యక్తీకరించాం.ఇది కేవలం విగ్రహ ఆవిష్కరణ మాత్రమే కాక, మహిళా శక్తికి అంకితమైన ఘట్టం కూడా, అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొని వేడుకను ఘనంగా నిర్వహించారు.విగ్రహానికి పూలతో అలంకరించడం, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలు ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

నవభూమి
www.navabhoomi.in
7 హైదరాబాద్ మంగళవారం 03.జూన్2025



## త్వరలో పోతిరెడ్డిపాడు గేట్లు ఎత్తే ఆలోచన

**కొల్లాపూర్-నవభూమి :** రోహిణి కార్తెలోనే కృష్ణానదికి వరద వస్తోంది. వరద నీటిని ఒడిసిపట్టేందుకు పక్క రాష్ట్రం ప్రణాళికలు వేస్తుంటే కృష్ణానదిలో అత్యధిక భాగం వాటా కలిగిన తెలంగాణ రాష్ట్రంలో మాత్రం పాలకులు అందాల భామల ఉచ్చులో పడి సాగునీటిపై మీనమేషాలు లెక్కిస్తున్నారు. రాష్ట్రానికి సాగు, తాగునీరు అందించే పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి ప్రాజెక్టుల వద్ద నీటి లభ్యతపై కనీసం సంబంధిత అధికారులతో రివ్యూ కూడా చేయలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఆదివారం నాటికి శ్రీశైలం ప్రాజెక్టుకు 829 అడుగుల వరకు వరద నీరు చేరడంతో రెండు రోజుల్లోనే పది అడుగుల మేరకు శ్రీశైలంలో నీటి నిల్వలు పెరిగాయి. దీంతో ఏపీ ప్రభుత్వం ముందు చూపుతో కృష్ణానది నీటిని దోచేందుకు చూస్తోంది. గతేడాది భారీ వర్షాలు కురిసి కృష్ణానదికి భారీగా వరద వచ్చినా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుల్లోని రిజర్వాయర్ల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం నీటిని నిల్వ చేయలేదు. ఈసారైనా ప్రభుత్వం మొద్దునిద్రను వీడాలని సాగునీటి రంగ నిపుణులు సూచిస్తున్నారు.గతేడాది భారీగా వరదలు వచ్చినా..పాలమూరు జిల్లాను కరువు నుంచి కాపాడేందుకు గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టి కృష్ణానది నీటిని స్వయంగా గత సీఎం కేసీఆర్ సెప్టెంబర్ 16, 2023లో అంజనగిరి రిజర్వాయర్లో రెండు టీఎంసీల నీటిని పంపింగ్ చేయించారు.


## బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు అన్నెం వెంకట్ రెడ్డి సస్పెన్షన్



**కోదాడ మే2(నవభూమి ప్రతినిధి):**కోదాడ మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు అన్నెం వెంకట్ రెడ్డి తండ్రి పాపిరెడ్డి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడుతూ పార్టీని అప్రతిష్ట పాలు చేస్తున్నందున పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు అన్నెం అంజిరెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా రామలక్ష్మీపురం గ్రామంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఎగరవేసి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.అన్నెం వెంకట్ రెడ్డి చేస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాల గురించి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, మాజీ ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళామని తెలిపారు. వారి ఆదేశానుసారం సస్పెండ్ చేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్నెం వెంకటరెడ్డి, బెల్లంకొండ బ్రహ్మం, కొప్పుల సురేందర్ రెడ్డి, సోమిరెడ్డి, వెంకటరెడ్డి, తుపాకుల రాములు, పాముల రాజశేఖర్, శివ, అన్నెం వెంకటరెడ్డి, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ కారుల త్యాగ ఫలితమే నేటి మన తెలంగాణ

**రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కౌన్సిల్ సభ్యులు బండారు రాజా ఆధ్వర్యంలో మలిదశ ఉద్యమకారులకు సన్మానం**





**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:**-తొలి దశ, మలిదశ ఉద్యమకారుల త్యాగ ఫలితమే నేటి మన తెలంగాణ అని జిల్లా టిఆర్ఎస్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కౌన్సిల్ సభ్యులు బండారు రాజా తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ కొరకు మలిదశ ఉద్యమం లో పాల్గొన్న ఉద్యమకారులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలి దశ ఉద్యమంలో కెసిఆర్ సారధ్యంలో ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణ వచ్చాడో, కెసిఆర్ సచ్చుడో అనే నినాదంతో తెలంగాణ సాధించుకొని కెసిఆర్ నాయకత్వంలో పది సంవత్సరాలు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు.మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి సారధ్యంలో ఎగిసిపడుతున్న తెలంగాణ ఉద్యమం లో ఏంతో మంది ఉద్యమ కారులు పోలీస్ లాఠీ దెబ్బలతో పాటు జైల్ల పాలయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా మలిదశ ఉద్యమకారులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, తూడి నరసింహారావు, బెల్లంకొండ యాదగిరి, ఎలుగూరి రమా కిరణ్,రఫీ,విజయ్,శరణ్ తదితరులను సన్మానించారు.

## సోనియాగాంధీతోనే తెలంగాణ రాష్ట్రం



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్02:**తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ని ఇచ్చింది సోనియా గాంధీఅని ప్రత్యేక రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమైందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్ అన్నారు.పురపాలక కేంద్రంలో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేతాజీ చౌరస్తా వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు

అనంతరం వారు మాట్లాడుతూ నాడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సోనియాగాంధీ చురవల్లనే సాధ్యమైందని వారు తెలిపారు. ఎందరో అమరులు చేసిన త్యాగాలతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మెరుగు శశికళ, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గునీగంటి వెంకటేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సీత సుధాకర్, జింకల జయసూర్య, మందుల సంఘం రాష్ట్ర నాయకులు చిన్న బత్తిని చిన్న యాదగిరి,నాయకులు కుక్క కుమార్, చీరాల సుధీర్,సామల సుధాకర్ రెడ్డి, కుక్క స్వామి, కీర్తి సంజీవ,ఎజాజ్, కూరపాటి బాబు, పెంట నవీన్, కుక్క అరుణ్, నల్ల నాగేష్, పో న మౌని కావ్య, జింకల మంజుల, తదితరులు ఉన్నారు.

### అమర వీరుల త్యాగ ఫలం

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం

◆ కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు రామిల్ల కిరణ్



**కాటారం,జూన్ 2 నవభూమి ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం రోజున మండల బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మంథని నియోజకవర్గ ఇంఛార్జి పుట్ట మదూకర్ ఆదేశాల మేరకు సోమవారం రోజు కాటారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల యూత్ ప్రెసిడెంట్ రామిల్ల కిరణ్ మాట్లాడుతూ..ఎందరో అమరవీరుల త్యాగ ఫలంగా ఈ రోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అవ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగా నేటి యువతరం జూన్ 2 ను ఆవిర్భావ దినోత్సవం ఎందుకు జరుపు కుంటున్నాం అన్న విషయాన్ని తెలుసు కోవాలని పేర్కొన్నాడు.అదేవిధంగా ఆంధ్ర పెత్తందారుల చేతి నుండి ఈ రాష్ట్ర విముక్తి చెందిందని ఎవరైతే రాష్ట్రం రాకుండా అడ్డు పడ్డారో ఈ రోజు వాళ్లే మేము చేయ బట్టే తెలంగాణ వచ్చిందని మాట్లాడుతున్నారంటే ఇది నిజంగా అమర వీరులను అవమాన పరిచి నట్టే అని పేర్కొన్నాడు.



ఎంతోమంది యువకులు ప్రాణాలను బలిదానం చేస్తే తప్ప సోనియాగాంధీ మనసు కరగలేదు అని,మరి ముఖ్యంగా ఈ మంథని నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల స్టేటస్ లు చూస్తుంటే మంథని ఎమ్మెల్యే అసెంబ్లీలో బిల్లు పెట్టడం వల్లే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది అన్నట్టు మాట్లాడడం సిగ్గుచేటని విమర్శించారు. ఆనాడు పదవుల కోసం పెదవులు మూసుకుని తెలంగాణ ఉద్యమంలో కనీసం పాల్గొనని నాయకులు,ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు అమర వీరులను అవమానపరిచే విధంగా చరిత్రను తప్పు దోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్నారు అని అన్నాడు.60 సంవత్సరాల తెలంగాణ ప్రజల కలను సహకారం చేసిన నాయకుడు కేసీఆర్ అని తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకొచ్చి బంగారం ల అభివృద్ధి చేస్తే ఈరోజు అబద్ధపు హామీలను అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బంగారం లాంటి తెలంగాణను సర్వనాశనం చేస్తున్నారని, తెలంగాణను అభివృద్ధి చేయడం పక్కనబెట్టి రాష్ట్రాన్ని దివాలగ మారుస్తున్నారు అని అన్నాడు. ఇప్పటికైనా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకున్నా పర్లేదు గాని నాశనం చేయకండి అని సూచించాడు.ఈ కార్యక్రమంలో కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి జోడు శ్రీనివాస్,రామిల్ల కిరణ్, జక్కు శ్రావణ్,వడ్ల రవి,తైనేని సతీష్,శ్రీ లక్ష్మీ చౌదరి,తోట జనార్ధన్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ అవతరణ

◆ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ◆ కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య
◆ మండల కేంద్రంలో జాతీయ జెండా ఆవిష్కరణ





**కాటారం,జూన్ 2 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అమరు లైన అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ..ఎందరో అమర వీరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లు పార్లమెంట్ లో ఆమోదం పొందిన తర్వాత,2014 జూన్ 2 న తెలంగాణ రాష్ట్రం అధికారికంగా ఆవిర్భవించింది అని అన్నారు.ఆ రోజు మన కల నెరవేరిందని,తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం నింగి కెగిరింది అని,అందుకే జూన్ 2 న తెలంగాణ అవతరణ దినోత్సవంగా జరుపుకుంటాం అని పేర్కొన్నారు.ఇది కేవలం ఒక కొత్త రాష్ట్రం పుట్టిన రోజు కాదని,దశాబ్దాల వివాదం, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడి,నెత్తురు చిందించి,ప్రాణాలు అడ్డుపెట్టి సాధించుకున్న స్వాతంత్ర్యం అని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం,తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధికి కట్టుబడి ఉందనీ, ముఖ్యంగా ప్రజా పాలన ద్వారా పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ,రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను చేరుస్తుందని అన్నారు.అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం,తెలంగాణ రాష్ట్ర సంపదను ప్రజలందరికీ పంచడం,అన్ని రంగాల్లోనూ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడం అనే లక్ష్యాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోంది అని పేర్కొన్నారు.త్యాగాల పునాదులపై వెలసిన ఈ తెలంగాణను సుసంపన్నంగా తీర్చిదిద్దే బాధ్యతను తమ భుజస్కంధాలపై మోస్తూ ప్రజలకు మెరుగైన పాలన అందించి కృషి చేస్తోంది అని అన్నారు. ఆనాడు భీమ్,చాకలి ఐలమ్మ వంటి యోధుల నుంచి మొదలై,వందలాది విద్యార్థుల ఆత్మ బలి దానాల వరకు సాగిన ఈ ప్రస్థానాన్ని,త్యాగాలను ఎప్పటికీ మర్చిపోకూడదు అని అన్నారు.ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలను

# నెరవేర్చడంలో పాలకులు విఫలం

◆ సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:**-తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలను నెరవేర్చడంలో పాలకులు విఫలమయ్యారని, ప్రాజెక్టుల పేరుతో ఆస్థులను కూడబెట్టిన బడా నేతల ఆస్తులను జాతీయం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర 11వ అవతరణ దినోత్సవం సందర్భంగా సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ ధర్మభిక్షం భవనం నందు సీపీఐ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను బెజవాడ వెంకటేశ్వర్లు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి 11సంవత్సరాలు అయిందని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమం ఎన్నో పోరాటాలు, ఎంతో మంది త్యాగాలకు ప్రతీకగా నిలిచిందన్నారు. ఉద్యోగులు, విద్యార్థులు,యువజనులు ఇలా యావత్ తెలంగాణ ఈ పోరాటంలో కదం కలిపిందన్నారు. మిలియన్ మార్చ్, సకల జనుల బంద్, ఉద్యోగుల సమ్మెలు ఈ పోరాటాన్ని ఉధృతం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని అందించాయన్నారు. కానీ, ఏ ఆకాంక్షలతో అయితే స్వరాష్ట్రం ఏర్పడిందో, ఆ ఫలాలను తెలంగాణ ప్రజలకు అందించకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం గద్దెనెక్కి అధికార దుర్వినియోగంకు పాల్పడి లక్షల కోట్ల ప్రజల సొమ్మును కేసీఆర్ తన జేబులో వేసుకున్నారని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో కన్నా అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని వారు ఎద్దేవా చేశారు. ప్రాజెక్టుల పేరుతో కాంట్రాక్టర్ల నుండి కోట్లాది రూపాయలు గత ప్రభుత్వం దోచుకుందని వారు విమర్శించారు. అందుకే గత ప్రభుత్వం చేసిన అన్ని పనులపై



విచారణ జరపాలని, డిమాండ్ చేశారు.అదే విధంగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను, అమాయక గిరిజనులను హతమారుస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను తక్షణమే నిలిపివేయాలని, కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, సీజ్ ఫైర్ ను ప్రకటించాలని సీపీఐ డిమాండ్ చేస్తోందన్నారు. కాశ్మీర్ పహల్గాం లో దేశ పౌరులపై నలుగురు ఉగ్రవాదులు విచక్షణారహితంగా జరిపిన కాల్పుల ఘటనలో 27మందికి పైగా మరణించారని, అయితే కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఆ నలుగురు ఉగ్రవాదులను పట్టుకోకుండా చేతకాకుండా ఉన్నారని,ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, పట్టణ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, చివేముల మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము, నిమ్మల ప్రభాకర్, దీకొండ శ్రీనివాస్, ఎండి పాషా, పెండ్ర కృష్ణ, మల్లికార్జున్, దంతాల పద్మ రేఖ, దేశగాని హేమలత, వాడపల్లి వెంకన్న, రెడీ మల్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వనపర్తి, మే 02(నవభూమి ప్రతినిధి):**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పెబ్బేరు మండల పరిధిలోని రంగాపురం గ్రామం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సోమవారం ఘనంగా నిర్వహించారు. రంగాపురం గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీవో రవీందర్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి, తెలంగాణ విశిష్టతను వివరించారు. ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి, తెలంగాణ తల్లి,జాతీయ నాయకుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేసిందని ఆయన కొనియాడారు. గ్రామ ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జయరాములు, పాఠశాల ఉపాధ్యాయులు, మాజీ ఉపసర్పంచ్ పులెందర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కావలి చిన్నోడు, ఉపాధ్యక్షులు పిట్ట రాములు,కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యదర్శి దాది రాముడు,సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, బాపనపల్లి రమేష్,కాంగ్రెస్ నాయకులు బెరికి లక్ష్మన్న,బండమీది లక్ష్మన్న,గొడుగు పెద్ద ఎల్లస్వామి,పెద్దింటి నందీశ్వర్,దాది శేఖర్, అంగన్వాడి కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్02 :**భూదాన్ పోచంపల్లి పట్టణ ,మండల వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తాసిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి జెండాను ఆవిష్కరించగా, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అంజన్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు, ఎంపీడీవో కార్యాలయంలో రాపర్తి భాస్కర్ గౌడ్ జెండాని ఆవిష్కరించగా, పోలీస్ స్టేషన్లో ఎస్సై భాస్కర్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను భాగంగా జాతీయ జెండా ఆవిష్కరించారు.

## జాతీయస్థాయిలో సత్తా చాటిన రేస్‌కళాశాల

**జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులు**



**కోదాడ జూన్2(నవభూమి ప్రతినిధి) :**జాతీయస్థాయి ఐఐటి కళాశాలలో ఇంజనీరింగ్ కోర్సుల ప్రవేశాల కొరకై మే నెలలో నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్ ఎంట్రన్స్ ఫలితాలను సోమవారం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసింది. ఈ ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించారు. కేటగిరి వారిగా ఇస్లావత్ ఉత్తేజ్ 988వ ర్యాంక్, పి వంశీ 3110 వ ర్యాంక్, పి.సూర్యప్రకాష్ 3277, సయ్యద్ హుజైఫా 4477 ర్యాంకుల సాధించి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి ర్యాంకులు సాధించిన విద్యార్థులను తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వసంత వెంకట రెడ్డి మాట్లాడుతూ.... దేశంలో పేరొందిన 23 ఐఐటి కళాశాలలో ప్రతి ఏడాది రేస్ విద్యార్థులు వివిధ కోర్సులలో ఇంజనీరింగ్ సీట్లు పొందుతున్నారు. ఈ ఏడాది అడ్వాన్స్ ఫలితాలలో 10 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించడం అభినందించ దగ్గ విషయమని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన కార్పొరేట్ విద్యను రేస్ కళాశాల అందిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన సూపరిండెంట్ శివరాం



**కల్వకుర్తి,జూన్ 02,నవభూమిన్యూస్:**-కల్వకుర్తి ప్రభుత్వ హాస్పిటల్ లో సూపరిండెంట్ శివరాం ఆధ్వర్యంలోహాస్పిటల్ ప్రాణాంగంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారతదేశ జాతీయ జెండా ను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్ సూపరిండెంట్ శివరాం మాట్లాడుతూ,,తెలంగాణ ప్రజలు ఎన్నో పోరాటాల తర్వాత తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని. స్వరాష్ట్ర సాధనకోసం 1969 నుండి పోరాటాన్ని ప్రారంభిస్తే 2014లో ఆ కల నెరవేరిందనిఅంటే నాలుగు దశాబ్దాలకుపైగా పోరాట పలితమే ఇప్పుడున్న తెలంగాణరాష్ట్రం,తెలంగాణ సాధనకోసం ఎన్నో ఉద్యమాలు జరిగాయని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ శివరాం తెలిపారు,ఈ పోరాటంలో ఎందరోప్రాణ త్యాగాలు చేసారని ఎన్నోరాజకీయ పరిణామాలుచోటుచేసుకున్నాయని అన్నారు.ఇలా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటువెనక చాలా స్టోరీ దాగివుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్లు.నర్సులు.ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు

## ఎంపీ, ఎమ్మెల్యే, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, డిసిసిబి అధ్యక్షులు

**వనపర్తి, మే 02(నవభూమి ప్రతినిధి):**వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం, కడుకుంట్ల గ్రామాలలో సోమవారం నిర్వహించిన గ్రామ దేవతల ఉత్సవాల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ తెలంగాణ ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ మల్లు రవి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, డిసిసిబి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మొదటగా పెద్దగూడెం గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి (నాభిశిల) ప్రతిష్ట ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కడుకుంట్ల గ్రామంలో పెద్దమ్మ తల్లి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పెద్దమ్మతల్లికి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పిస్తూ మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలోని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కలిసిన ఎమ్మెల్యే గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, మండలాధ్యక్షుడు



రవి కిరణ్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శారద, వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్, మణిగిల్ల తిరుపతిరెడ్డి, యాపర్ల రాంరెడ్డి, గుమ్మడం వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు



**కాటారం,జూన్ 2 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గారేపల్లి (కె ) ఆధ్వర్యంలో సోమవారం రోజున తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు తోటపల్లి ప్రశాంత్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గొప్ప తనాన్ని,ఆవిశ్యకతను వివరించారు. ఎందరో అమర వీరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య,వైస్ చైర్మన్ దబ్బేట స్వామి,మాజీ ఎంపీటీసీ జాడి మహేశ్వరి, డైరెక్టర్లు జక్కుల అజయ్ కుమార్,బాసాని హిమాకర్,వేమునూరి ప్రభాకర్ రెడ్డి,బండి రమేష్, దండ్రు రాజయ్య,గద్దె సమ్మిరెడ్డి,చీమల సందీప్, చీమల రాజు,కుంభం రమేష్ రెడ్డి,అంగజాల అశోక్, భూపేల్లి రాజు,కొట్టె ప్రభాకర్,వెంకట్ రెడ్డి,ఎలుబాక సుజాత,నాయిని శ్రీనివాస్,గైని సుధాకర్,తిరుపతి రెడ్డి,కడారి విక్రమ్,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ ఎడ్ల సతీష్,సహకార సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవాలు







**మిర్యాలగూడ నవభూమి జూన్ 2:-** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం మిర్యాలగూడలోనీ ప్రభుత్వ కార్యాలయాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్పి క్యాంపులోని తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ నివాళులర్పించి జాతీయ పతాకాన్ని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్, సబ్ కలెక్టరేట్ లో సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, పోలీస్ సబ్ డివిజన్ లో డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్ శర్మ, మున్సిపాలిటిలో కమిషనర్ ఎండీయూసుఫ్, మండల పరిషత్ లో ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, విద్యుత్ డివిజన్ లో డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాసచారి, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ సమరథ్, మిర్యాలగూడ, దామరచర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాలల్లో ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత, రవాణా శాఖ కార్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎల్.వీరాస్వామి, ఆర్టీసీ డిపోలో డిఎం రామ్మోహన్ రెడ్డి, ఒన్, టూ టౌన్, రూరల్ పోలీసు స్టేషన్ లలో ఇన్స్పెక్టర్లు సిహెచ్.మొతిరాం, సోమనర్సయ్య, పిఎన్డీ ప్రసాద్ లు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు.

# డాన్ టు డెస్క్ ప్రోగ్రామ్స్ గురించి సమావేశమైన క్లబ్స్ ప్రెసిడెంట్లు, ఆర్సీలు, జెర్సీలు



**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:-**గత ఆదివారం సాయంత్రం 7:00 శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో డాన్ టు డస్క్ సన్నాహక సమావేశం గురించి చర్చించడం జరిగింది. దానికి సంబంధించిన ఆరు ముఖ్య సేవ కార్యక్రమాల గురించి మాట్లాడడం జరిగింది. ఇందుకు సంబంధించిన క్లబ్బుల ప్రెసిడెంట్లు అందరూ పాల్గొని విజయవంతం చేయాలనీ ఆర్సీలు, జెర్సీలు కోరారూ మరి ముఖ్యంగా అన్ని క్లబ్‌లలు అధిక సంఖ్యలో పాల్గొని డాన్ టు డస్క్ ప్రోగ్రామ్ గురించి వివరంగా తెలుసుకోనీ 100/లి సక్సెస్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్లబ్ ట్రెజరర్స్ వెంపటి శబరినాథ్, బిక్కుమల్ల కృష్ణ, వారి అమూల్య సూచనలను తెలిపారు. ఆర్సీలు, జెర్సీలు ప్రెసిడెంట్లకు క్లుప్తంగా ఆరు అద్భుత సేవా కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సమావేశంలో గుమ్మడి వెల్లి శ్యామ్, మాడుగుల మణికంత, మంచాల శ్రీనివాస్, బుద్ధ బాను తేజ, చింతా వెంకన్న, తప్పీ అనిల్ కుమార్, బొల్లం హైమావతి, తల్లాడ శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్,మొదలగు వారు పాల్గొని సమావేశాన్ని విశ్లేషించుకున్నారు.

# తెలంగాణ సమగ్రాభివృద్ధే ప్రభుత్వ సంకల్పం

◆ రైజింగ్ - 2047 లక్ష్యాలకు అధిక ప్రాధాన్యత ◆ అంగరంగవైభవంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు















**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 02:**తెలంగాణ సమగ్రాభివృద్ధే ప్రభుత్వ సంకల్పమని ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్, జనగామ వ్యవసాయ మార్కెట్‌చైర్మెన్, బసుక. శివరాజ్ యాదవ్,మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గ్రంథాలయ ఛైర్మన్ మారుజోడు రాంబాబులతో కలిసి ముఖ్య అతిథిగా ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని మాట్లాడారు అంతకు ముందుగా అమరవీరుల స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఆతరువాత జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈసందర్భంగా ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ మాట్లాడుతూ,. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లా ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా ప్రగతిపై సందేశాన్నిచ్చారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్లో పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ఫ్రా అభివృద్ధి, పారదర్శక సుపరిపాలన వంటి కీలక అంశాలే లక్ష్యంగా అధిక ప్రాధాన్యతతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందని తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,500కే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ ఇళ్లు, మహిళల పెట్రోల్ బంకుల నిర్వహణ, మహిళా శక్తి క్యాంటీన్ లతో మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందిస్తోందని తెలిపారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మ కంగా రైతు రుణమాఫీని చేపట్టి, రైతులకు భరోసా కల్పించామన్నారు. సన్నబియ్యం పంపిణీతో నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించేందుకు అండగా నిలుస్తోందని వెల్లడించారు.



అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన సంప్రదాయ నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే తెలంగాణ రాష్ట్ర సాధన గేయాలకు కేజీబీవీ విద్యార్థులు చేసిన నర్తనలు వీక్షకులను అలరించాయి ఈవేడుకల సందర్భంగా మే 31వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడలు, ఆటల పోటీల్లో మహిళల విభాగం (షాట్ పుట్)లో ఎం. తిరుమల, (మ్యూజికల్ చైర్)లో రమ్య, (లెమన్ అండ్ స్పూన్)లో శ్రీదేవి, (టగ్ ఆఫ్ వార్)లో సరళ %డ% బృందం గెలుపొందారు. అదే విధంగా పురుషుల విభాగం (షాట్ పుట్)లో బి. నాగరాజు, (బ్యాడ్మింటన్)లో బి. సాయి కుమార్, బి. కరుణాకర్, (టగ్ ఆఫ్ వార్)లో పోలీసు శాఖ, (క్రికెట్)లో పోలీసుశాఖ గెలిచారు. వీరందరికీ మెడల్స్తో పాటు కప్పులను అందజేయడం జరిగింది. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద (30) మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వులపత్రాలను అందజేశారు. అలాగే సీఎం కప్ - 2024లో భాగంగా నిర్వ హించిన పోటీల్లో రాష్ట్రస్థాయికి వెళ్లి అక్కడ చక్కటిప్రతిభ కనబరిచి, గోల్డ్, సిల్వర్,బ్రాంజ్ మెడళ్లను సాధించిన క్రీడాకారులకు ముఖ్య అతిథిల చేతుల మీదుగా బహుకరించారు. వ్యవసాయ శాఖకు సంబంధించి పలువురు రైతులకు విత్తనాలసంచులనుఅందజేశారు. అదే విధంగా జిల్లాలో గల (707) స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజ్ కింద రూ. 60కోట్ల 90 లక్షల చెక్కును మహిళలకు అందించారు. పలు శాఖల వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ లను సందర్శించి, అభివృద్ధి, సంక్షేమకార్యక్రమవివరాలను అడిగితెలుసు కొని వారిని ఎంతగానో అభినందించారు. తదనంతరం జిల్లాకు నూతనంగా కేటా యించిన అగ్నిమాపక యంత్రాన్ని ముఖ్య అతిథి ఆరంభించి స్వయంగా బండిని నడిపించారు జిల్లా చరిత్రపై ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని రిబ్బన్ కత్తిరించి ప్రారంభిం చారు.. ఈకార్యక్రమంలో ఆర్డీఓ గోపీరామ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు, తహసీల్దార్లు, ప్రజలు, విద్యార్థులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎందరో మహనీయుల పోరాటాల

# త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం

◆ జిల్లా పోలీసు కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్







**వనపర్తి, మే 02(నవభూమి ప్రతినిధి):**తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం,అభివృద్ధి చెందడంలో రాష్టం కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల పాత్ర ఎంతో ఉందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి ఉదయం 8 గంటల 45 నిమిషాలకు జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేసి జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 2014 జూన్ 2న, అధికారికంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేటితో 11 సంవత్సరాలు పూర్తిచేసుకుందన్నారు. ఎందరో మహనీయుల పోరాట ఫలితంగా సాధించుకున్నదే తెలంగాణ రాష్ట్రమని, రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రజా రక్షణే ధ్యేయంగా శాంతి భద్రతల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేయాలని సమాజం ప్రశాంత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, రాష్ట్ర అభివృద్ధిలో పోలీసులు కృషి చేస్తున్నారని తెలియజేశారు.



తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ సిబ్బంది మనస్ఫూర్తిగా కర్తవ్య నిర్వహణ చేయాలని, సంఘ విద్రోహుల పట్ల కఠినంగా ఉంటూ, సాధారణ ప్రజలకు భరోసా కల్పిస్తూ ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందించాలని, అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి, రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో వనపర్తి జిల్లాకు ఇంకా మంచి పేరు, కీర్తి ప్రతిష్ట లు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు మహోన్నత సేవా, సేవా పతకాలు అందుకున్న పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. అనంతరం పోలీసు అధికారులకు, సిబ్బందికి ఎస్పీ మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డీఎస్పీ ఉమామహేశ్వరరావు, జిల్లా పోలీసు కార్యాలయం ఏఓ సునందన, నరేష్ స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, వనపర్తి సీఐ కృష్ణయ్య, కొత్తకోట సీఐ రాంబాబు, ఆత్మకూరు సీఐ శివకుమార్, సిసిఎస్ సీఐ రవిపాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది, జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితంతో తప్పిపోయిన మహిళ

**పెన్‌పహాడ్ ప్రతినిధి జూన్ 2( నవభూమి):**పెన్‌పహాడ్ మండల పరిధిలోని తంగేళ్లగూడెం గ్రామానికి చెందిన కుక్కడపు భాగ్యమ్మ 46 సంవత్సరాలు భర్త చనిపోవడంతో గత ఎనిమిది సంవత్సరాలుగా ఆమె తమ్ముడు కీర్తి ఎలమంచయ్య ఇంటిదగ్గర చీదేళ్ల గ్రామంలో నివసిస్తూ ఉండేది. ఆమెకు ఫిట్స్ వ్యాధితో పాటు మతిస్థిమితం బాగాలేక,మే 29వ తారీకు మధ్యాహ్నం కొబ్బరి నూనె తెచ్చుకుంటానని చెప్పి కిరాణంషాప్ దగ్గరకు వెళ్లినది. సాయంత్రం వరకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గ్రామంలో చుట్టుపక్కల గ్రామాలలో పొలాల దగ్గర బంధువుల ఇళ్లలో ఆమెకోసం పలుచోట్ల వెతికినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో జూన్ 1వ తారీఖున పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆచూకీ తెలిసినవారు పెన్ పహాడ్ పోలీసు స్టేషన్ 8712686032 కు,తప్పిపోయిన మహిళ కుక్కడకు భాగ్యమ్మ తమ్ముడు కీర్తి ఎలమంచయ్య చీదేళ్ల, 9848511656,8247582500 తెలియజేయగలరని కోరుతున్నారు.



# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు

## మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు






**మిర్యాలగూడ నవభూమి, జూన్ 2:-** అమరుల బలిదానం, సబ్బండ వర్ణాల యోగదానం, నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష, కెసిఆర్ ఉద్యమ ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమని మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని మిర్యాలగూడ పట్టణం రెడ్డికాలనీలోని బిఆర్ఎస్ కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ , తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటాలకు వందనాలు సమర్పించి జాతీయ జెండా, బిఆర్ఎస్ పార్టీ జెండాలను భాస్కర్ రావు, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా రైతు బంధు మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ డి. చిట్టిబాబు, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ ఎండి.ఇలియాస్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, ఎండి.మాజీద్, బిఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.షోయబ్ ఖాన్, మాజీ కౌన్సిలర్ కుర్ర చైతన్య, నల్లగంతుల నాగభూషణం, మహిళా అధ్యక్ష కార్యదర్శులు పెండ్యాల పద్మ, మహిళా కోదాటి రమా, మహిళా నాయకులు ధనమ్మ, చిత్రం ఉమా, స్వర్ణలత, రాధ, బుజ్జి, పార్టీ మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఐటిజెఈఈ అడ్వాన్స్- 2024లో జయ జూనియర్ కళాశాల విజయభేరి















**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:-**ప్రతిష్టాత్మక ఐ.ఐ.టి జె.ఈ.ఈ అడ్వాన్స్-2025 పరీక్షలో జయ జూనియర్ కళాశాల సూర్యాపేట విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిభ కనపరిచి 1505, 2040, 2146, 4877, 5766. 8076, వంటి క్యాటగిరీ ఆలిండియా ర్యాంకులతో 13 మంది విద్యార్థులు ఐ.ఐ.టి తో పాటు జాతీయస్థాయి కాలేజిలలో సీట్లు సాధించే ర్యాంకులు పొందారని పాఠశాల కరెస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. ఐ.ఐ.టి అడ్వాన్స్ - 2025 జాతీయ స్థాయి క్యాటగిరీ ర్యాంకులు సాధించిన విద్యార్థులు.జి. తేజశ్రీ, 1505 వ ర్యాంకు,సి.హెచ్.హన్షితశ్రీ- 2040 వ ర్యాంకు,జె. మేనక-2146 వ ర్యాంకు,టీ.అమూల్య 4877వ ర్యాంకు,బి. లాస్య 5766 వ ర్యాంకు,డి.జగదీశ్ రాజు 8076 వ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభను కనపరిచిన విద్యార్థులను మరియు కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్ జయవేణుగోపాల్ మరియు డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ అభినందించారు.

# ఘనంగా సాయి దత్త మందిరం వార్షికోత్సవం

## ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి:ట్రస్ట్ చైర్మన్ రవీంద్రబాబు

**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:-** జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ లో గల శ్రీ సాయి దత్త మందిరం 6వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ చైర్మన్ రవీంద్రబాబు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు వెంకటరమణ 108 కళాశాలతో అభిషేకాలు గణపతి పూజ దేవతా హోమాలు లక్ష్మీ గణపతి హోమం సుబ్రహ్మణ్యం హోమం నిర్వహించారు. అదేవిధంగా ఏకాదశ రుద్ర హోమం, చండీ హోమం చేశారు. ట్రస్ట్ చైర్మన్ రవీంద్రబాబు విజయలక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నరసరాజు, సంధ్యారాణి ,రామారావు, మాధవి ,లత, దంపతులు ధనలక్ష్మి ,ఉమా, జ్యోతి, గణేష్ సునీత ,భాగ్యమ్మ ,భక్తులు పాల్గొన్నారు.



# నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సూర్యాపేట జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవం



సూర్యాపేట నవభూమి ప్రతినిధి:నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్నేషనల్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ ఆదేశముల మేరకు రాష్ట్ర చైర్మన్ బుర్ర రమేష్ సూచనలు సలహాల మేరకు సూర్యాపేట జిల్లా కార్యాలయాన్ని పాత బస్టాండ్ దగ్గర కాంప్లెక్స్ లో తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చింతపల్లి వెంకటేశ్వర్లుఈరోజు ప్రారంభించారు. నేషనల్ రైట్స్ కౌన్సిల్ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తుందని ఎక్కడైతే మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతుందో చట్టాల ఉల్లంఘన జరుగుతదో అక్కడ ఎన్ హెచ్ ఆర్ సి ఉంటుందని ఆయన తెలిపారు ఇది ఏ అండలేని పేద ప్రజల తరఫున బాధితుల తరఫున పీడితుల తరఫున పనిచేస్తుందని తెలిపారు. ఎన్ హెచ్ ఆర్ సి చట్టబద్ధంగా చట్టాలకు లోబడి పనిచేస్తుందని అన్నారు. ఇది నేరాలకు( వ్యతిరేకంగా హింసకు వ్యతిరేకంగా అవినీతి(వ్యతిరేకంగా పనిచేస్తుందని తెలిపారు. ఇది ఒక స్వచ్ఛంద సంస్థ అని అన్నారు ఇది న్యూఢిల్లీ, నీతి ఆయోగ్, గుర్తింపు పొందిన సంస్థని తెలిపారు. ఇదే సమాజంలో ఉన్న అవినీతి వ్యతిరేకంగా హింసకు వ్యతిరేకంగా నేరాల వ్యతిరేకంగా పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా చైర్మన్ బండ్ల రమేష్ వైస్ చైర్మన్ నవిలె నాగయ్య,సూర్యాపేట కన్వీనర్ సారగండ్ల సైదులు, మహిళ పోర్ట్ చైర్మన్ మాదాన స్వప్న,జనరల్ సెక్రెటరీ బర్పటి సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటి అడ్వాన్స్ ఫలితాల్లో కేఎల్ఎన్ కళాశాల విద్యార్థి మోహిత్‌కు జాతీయ స్థాయి ర్యాంక్

### అభినందించిన యాజమాన్యం



**మిర్యాలగూడ జూన్ 2 నవభూమి :-** వెలువడిన ఐఐటీ అడ్వాన్స్ ఫలితాల్లో నల్గొండ జిల్లాస మిర్యాలగూడ పట్టణంలోని కెఎల్ఎన్ జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఫలితాలు ఏవైనా కేఎల్ఎన్కళాశాల విద్యార్థులు రాష్ట్ర జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించి సత్తా చాటుతున్న విషయం తెలిసిందే. ప్రకటించిన ఐఐటీ అడ్వాన్సడ్ ఫలితాల్లో వివిధ కేటగిరీలలో బి.మోహిత్ రాజానాయక్ ఆల్ ఇండియా ర్యాంక్ 19 సాధించి జిల్లా లోనే అగ్రగామిగా నిలిచారు. అదేవిధంగా డి ఆనంద్ ఆల్ ఇండియా 1,840 ర్యాంక్ సాధించారు. కళాశాల విద్యార్థులు ఇంటర్, ఎఫ్ సెట్, ఐఐటి, నీట్లలో ర్యాంక్లు సాధిస్తున్న ఏకైక విద్యా సంస్థ కెఎల్ఎన్ కళాశాల అని కరస్పాండెంట్ కిరణ్ కుమార్ డైరెక్టర్లు పిఎల్ఎన్.రెడ్డి, నరేందర్రెడ్డి, హనుమంతరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ర్యాంకర్లకు అభినందించి స్వీట్లు తినిపించారు.

## జిల్లా పోలీస్ కార్యాలయం నందు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ కె.నరసింహ ఐపీఎస్



**సూర్యాపేట నవ భూమి ప్రతినిధి: –** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఈరోజు సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించడం జరిగినది జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బంది అందరికీ శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు అందించారు.సమాజంలో శాంతిభద్రతలు ప్రశాంతంగా ఉన్నప్పుడే అభివృద్ధి చెందుతుంది అన్నారు, రాష్ట్ర అభివృద్ధి లో పోలీసులు కృషి చేస్తున్నారని తెలియజేశారు. సిబ్బంది అందరూ కర్తవ్య దీక్షతో పని చేయాలి, సంఘ విద్రోహుల పట్ల కఠినంగా వ్యవహరించాలి. సామాన్య ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూ సేవలు అందించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదనపు ఎస్పి రవిందర్ రెడ్డి, అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ ప్రసన్న కుమార్, నరసింహ చారి, మంజు భార్గవి, ఇన్స్పెక్టర్ శివ కుమార్, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్, సెక్షన్ సూపరింటెండెంట్ విజయ్,లు ఆంజనేయులు, ఏడుకొండలు, యాకూబ్, సైదులు, బాలునాయక్, శ్రీకాంత్, ప్రవీణ్ కుమార్, గోపి, సురేష్, యం.అశోక్, కె.అశోక్, రాజశేఖర్, అన్వర్,లు, , సిబ్బంది ఉన్నారు.

## ట్రాన్స్ జెండర్లకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

### జిల్లాలో ట్రాన్స్ జెండర్లకు గౌరవ ప్రదమైన వృత్తిని కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం




**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి: –** జిల్లా కేంద్రంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆద్వర్యంలో ట్రాన్స్ జెండర్లకు, మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని జిల్లా స్త్రీ, శిశు, సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్లకు ప్రత్యమన్యాయంగా ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వారికి ఉచితంగా కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా పైలెట్ ప్రాజెక్ట్ కింద సూర్యాపేట జిల్లాలో ట్రాన్స్ జెండర్లకు కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. రెండు నెలల పాటు నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమంలో ట్రాన్స్ జెండర్లకు అన్నీ రకాల వసతులను కల్పించి ఉపాధి కొరకు కృషి చేయనున్నట్లు వెల్లాడించారు. శిక్షణ అనంతరం బ్యాంక్ లోన్లు అందించి స్వయం ఉపాధికి తోడ్పాటు అందిస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ రూప, మిషన్ శక్తి కోఆర్డినేటర్ చైతన్య, పైనాన్స్ లిట్రసీ తేజస్విని, రేవతి, ఇరిగి కోటేశ్వరి, వినోద్, క్రాంతి, ట్రైనర్ కల్పన తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మహాముత్తారం జూన్ 2 నవభూమి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహాముత్తారం మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి సందీప్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమంతో పాటు సామాజిక న్యాయంలో సైతం తెలంగాణ దేశానికి దిశా నిర్దేశం చేస్తుంది

◆ కలెక్టర్, శాసనసభ్యులతో కలిసి తెలంగాణ అమరవీరుల స్థూపానికి పుష్పగుచ్ఛంతో నివాళి



**వనపర్తి, మే 02(నవభూమి ప్రతినిధి):**రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమంతో పాటు సామాజిక న్యాయంలో సైతం తెలంగాణ దేశానికి దిశా నిర్దేశం చేస్తుందని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ఎన్. ప్రీతం అన్నారు. సోమవారం జిల్లా ఐడిఓసి ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రీతం హాజరయ్యారు. ముఖ్యఅతిథితో పాటు వేదికపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, వనపర్తి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు.ముఖ్యఅతిథి ముందుగా కలెక్టర్, శాసనసభ్యులతో కలిసి తెలంగాణ అమరవీరుల స్థూపానికి పుష్పగుచ్ఛంతో నివాళి అర్పించారు. అనంతరం పోలీసు బలగాల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా యంత్రాంగం తరుపున ముఖ్య అతిథికి ఘన స్వాగతం పలికారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ప్రజలకు శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం జయ జయ హే తెలంగాణ గీతాలాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమంతో పాటు సామాజిక న్యాయంలో సైతం తెలంగాణ దేశానికి దిశా నిర్దేశం చేస్తుందని తెలిపారు. రాష్ట్రం ఆవిర్భవించి నేటితో 11 ఏళ్ళు నిండాయని తెలిపారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తోందన్నారు. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం, గృహాలకు ఉచితంగా విద్యుత్తును అందించే గృహజ్యోతి కల్పించినట్లు తెలిపారు.





భూభారతి చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చి రాష్ట్రంలో భూ సమస్యలను గుర్తించి సత్వర పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ వేదికపై ఆవిష్కరించడంలో విజయం సాధించామని, అమెరికా, దక్షిణ కొరియా, సింగపూర్, దావోస్, జపాన్ దేశాలలో పర్యటించి భారీగా ప్రభుత్వం పెట్టబడులను సాధించిందన్నారు. హైదరాబాద్ వేదికగా ఏఐ గ్లోబల్ సమ్మిట్, బయో ఏషియా సదస్సు, ప్రపంచ సుందరీమణుల పోటీలను ప్రభుత్వం విజయవంతంగా నిర్వహించిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులకు, తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పోరాడిన వారి కుటుంబ సభ్యులను సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారులు చేసిన సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఐడిఓసి ఆవరణలో పోలీస్ శాఖ, ఎస్సీ కార్పొరేషన్, జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా వైద్యశాఖ, జిల్లా వ్యవసాయ శాఖ, పురపాలక, గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను ముఖ్య అతిథితో పాటు, కలెక్టర్, ఎమ్మెల్యే సందర్శించి తిలకించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఇతరులు పాల్గొన్నారు.


# రాష్ట్ర అవతరణ దినోత్సవం-భారీ ర్యాలీ

◆ నియోజకవర్గ అభివృద్ధిని ఎవ్వరు ఆపినా ఆగదు ◆ ధర్మ, న్యాయ, చట్టబద్ధంగా సేవలందించాలి... జడ్పీ మాజీ చైర్మన్ రవికుమార్





**మిర్యాలగూడ నవభూమి, జూన్ 2:–** మిర్యాలగూడలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడులలో భాగంగా సోమవారం పలు ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టరేట్ నుండి కళాభారతి వరకు జాతీయ జెండాలు బతుకమ్మలు, బోనాలతో భారీ ర్యాలీని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్, సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ ప్రారంభించారు. అనంతరం కళాభారతి వద్ద అధికారులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణ సమస్యలపై వారి కార్యాచరణపై ఎమ్మెల్యే బిఎల్ఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ గతంలో కోట్ల వృధా, ఆగిన పనులు వివరించారు. అదే సమయంలో గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రస్తావించారు. 15 ఏళ్లుగా మిర్యాలగూడ పట్టణ అభివృద్ధి పేరుతో గత పాలకులు అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలుఅస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. నియోజకవర్గాన్ని గాడిన పెట్టి అభివృద్ధి వైపు నడిపిస్తున్నామన్నారు. గత 15 ఏళ్లలో అంతా అవినీతి జరిగిందని, కోట్ల పిప్రజాధనం దుర్వినియోగమందన్నారు. అవినీతి ఒకొక్కటికి వెలుగులోకి వస్తుండటంతో కొందరు జీర్ణించుకోలేక సోషల్ మీడియాకు ఎక్కి పనికిరాని రాద్ధాంతం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పార్టీలకతీతంగా మిర్యాలగూడ అభివృద్ధికి అందరూ భాగస్వాములు కావాలని కోరారు. అవతరణ దినోత్సవ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గత కొద్ది సంవత్సరాలుగా బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినూత్న కార్యక్రమం ఈశ్వరబంధం కార్యక్రమం నేటి నుండి ప్రారంభిస్తునట్టు ప్రకటించారు. పత్యేక రాష్ట్ర సాధనలో అమరులైన వారి త్యాగాలను స్మరించుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో చిన్నారులు అలరించారు. అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామపంచాయతీల మల్టీ పర్పస్ వర్కర్స్ కు ప్రతీ సంవత్సరం తన సొంత డబ్బుతో బ్రదర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయిస్తానని వారికి రూ.2,06, 000ల చెక్కును జడ్పీ మాజీ చైర్మన్ సీడీ రవికుమార్ అంద జేసి మాట్లాడుతూ ధర్మ, న్యాయ, చట్టబద్ధంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పేదల ముఖాన చిరునవ్వు చూడాలని కోరారు. బకాల్వాడ హై స్కూల్ కరపత్రాలను ఆవిష్కరించి ఉపాధ్యాయులు ఉదయం, సాయంత్రం 2 గంటలు అదనంగా కేటాయించి విద్యార్థుల చదువుపై శ్రద్ధ పెట్టాలని కోరారు. అదేవిధంగా మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను ఎమ్మెల్యే ప్రారంభించారు. చెత్త సేకరణ కోసం మంజూరైన నూతన 12 టాటా ఏసీ వాహనాలను, 6 ట్రాక్టర్లను మున్సిపల్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రారంభించారు. కార్యక్రమంలో డిఎస్పీ రాజశేఖర్ రాజు, డిఎఓ శ్రీనివాస్ శర్మ, మున్సిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్, డిఇఇ వెంకన్న, ఎంపిడిఓ శేషగిరిశర్మ, నియోజకవర్గ ప్రజలు, నాయకులు , ఉద్యోగ సంఘాలు, ప్రైవేట్ సంస్థలు వ్యాపారస్థులు, స్వచ్ఛంధ సంస్థలు, ఉద్యోగులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్రదర్స్ పాల్గొన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత బతుకమ్మ పెట్టుకుని 2కిలో మీటర్లు నడవడం విశేషం.



## నేటి నుండి భూభారతి సదస్సులు

### తహసీల్దార్ ధరావత్ లాలునాయక్



**పెన్‌పహాడ్ ప్రతినిధి జూన్ 2 నవభూమి** మండలంలో మంగళవారం నుండి భూభారతి సదస్సులు నిర్వహిస్తున్నట్లు పెన్ పహాడ్ తహసిల్దార్ ధరావత్ లాలు నాయక్ తెలిపారు ఆయన మాట్లాడుతూ రెవిన్యూ గ్రామాల వారిగా ఈ నెల 3వ తారీకు మంగళవారం మాచారం నాగులపాడు 4 లింగాల అనాజిపురం 5వ తారీకు మహమ్మదాపురం పొట్లపాడు 6 వ తారీకు ధర్మపురం దోసపాడు 9వ తారీకు భక్తాలపురం సింగిరెడ్డిపాలెం 10వ తారీకు గాజుల మల్కాపురం పెన్పాహాడ్11వ తారీకు చీదేళ్ల అనంతరం 12వ తారీకు దోసపాడు నాగులపాటి అన్నారం గ్రామాలలో భూభారతిపై రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు పెన్ పహాడ్ తహసిల్దార్ ధరావత్ లాలు నాయక్ నవ భూమి పత్రికకు తెలిపారు రైతులకు సంబంధించిన భూ సదస్సులు రైతుకు భూమి పై హక్కులను భద్రపరిచే దిశగా భూభారతి పేరుతో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## అమరుల త్యాగాలకు అనుగుణంగా కాంగ్రెస్ పాలన..



**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:–**తెలంగాణ అమరవీరుల త్యాగాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగిస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూల మాల వేసి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తెచ్చింది ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలనకు ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు యానాల యాదగిరి రెడ్డి,మాజీ కౌన్సిలర్ పెండెం చంద్రశేఖర్,అసిస్టెంట్ లైబ్రేరియన్ వి శ్యాంసుందర్ రెడ్డి, లైబ్రరియన్ కే. విజయభాస్కర్, గ్రంథాలయ సిబ్బంది గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## ఇంట్లోకి దూసుకెళ్లిన కారు ఇద్దరు మృతి









**కాటారం,జూన్ 2 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గంగారం గ్రామంలో సోమవారం రోజున మధ్యాహ్నం కాళేశ్వరం నుండి వయా దామెరకుంట మీదుగా వస్తున్న కారు అదుపు తప్పి గంగారం గ్రామంలో ఓ ఇంట్లోకి దూసుకెళ్లింది.ఈ సంఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా పలువురికి తీవ్ర గాయాలయ్యాయి.వివరాల్లోకి వెళితే గంగారం గ్రామానికి చెందిన మారుపాక మధునమ్మ(80), నీలాల బాలయ్య(65),మల్లయ్య,మనుమడు దానియేలు వారి ఇంటిముందు ఆవరణలో రహదారి పక్కన కూర్చుని ఉన్నారు.కాళేశ్వరం వెళ్లి వయా దామెరకుంట మీదుగా వస్తున్న కారు అకస్మాత్తుగా అదుపు తప్పి ఇంటి ఆవరణలో కూర్చున్న వారి పై నుండి ఇంట్లోకి దూసుకెళ్లింది.ఈ సంఘటనలో మారుపాక మధునమ్మ అక్కడి కక్కడే మృతి చెందగా,తీవ్ర గాయాలు అయిన బాలయ్యను భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రికి తరలిస్తుంటే మార్గ మద్యం లోనే మృతి చెందాడు.మల్లయ్య కు,దానియేలు కు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి,వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇంకా సంఘటన పూర్తి వివరాలు తెలియాల్సివుంది.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సూర్యాపేట మున్సిపల్ కార్యాలయం

**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి: –** జాతీయ పతాకాన్ని మున్సిపల్ ప్రత్యేక అధికారి మరియు జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ పర్స రాంబాబు ఆవిష్కరించారు,అనంతరం 100 రోజుల యాక్షన్ ప్లాన్ అమలులో భాగంగా స్వచ్ఛత ర్యాలీని ప్రారంభించారు. ఈసందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ అధికారులు ,సిబ్బంది మెప్మా ,పారిశుధ్య సిబ్బందితో, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ లు పెరుమాళ్ళ అన్నపూర్ణ, జుట్టుకొండ సత్యనారాయణ,మాజీ వైస్ ఛైర్మెన్ పెండెం చంద్ర శేఖర్,మాజీ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీను,గోగుల రమేష్, గండూరి శంకర్,సుంకరి రమేష్ ,కర్నాటి కిషన్ మున్సిపల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

